మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
TGBIL/25/A0512
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం
23 ఆగస్టు 2026
పేజీలు : 4
@mvaartanews
www.mivaartanews.com

# సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలపై మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆగ్రహం

**- పేదలకు మెరుగైన వైద్యం అందించాలి.ప్రజల ఆరోగ్యంతో చెలగాటం వద్దు**

**సత్తుపల్లి ఆగష్టు 22మీవార్త అర్ సి :**

ఖమ్మంజిల్లా సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు ఆశించిన స్థాయిలో వైద్య సేవలు అందడం లేదని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆవేదన వ్యక్తం చేశారు. 100 పడకల కొత్త ఆసుపత్రి భవనం అందుబాటులోకి రావడంతో పాటు సుమారు 17 మంది వైద్యులు ఉన్నప్పటికీ.ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందకపోవడం బాధాకరమని ఆయన అన్నారు. కొంతమంది వైద్యులు విధులకు సమయానికి హాజరు కావడం లేదని, మరికొందరు ముందుగానే విధుల నుంచి వెళ్లిపోతున్నారని ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని సండ్ర తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులను ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లాలని సూచిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయని పేర్కొన్నారు. నిరుపేదలు, సామాన్య ప్రజలే ప్రధానంగా ఆశ్రయించే ప్రభుత్వ ఆసుపత్రిలో ఇలాంటి పరిస్థితులు ఉండటం సరికాదన్నారు.ఆసుపత్రిలో మంచినీటి సదుపాయం సక్రమంగా లేకపోవడం, మృతదేహాలకు సకాలంలో పోస్టుమార్టం నిర్వహించకపోవడం వంటి సమస్యలపై కూడా ఫిర్యాదులు వస్తున్నాయని సండ్ర తెలిపారు. కొన్ని ధ్రువపత్రాల జారీ కోసం డబ్బులు అడుగుతున్నారనే ఆరోపణలపైనా అధికారులు సమగ్రంగా దృష్టి సారించి విచారణ చేపట్టాలని ఆయన కోరారు.ఇటీవల రేజర్ల గ్రామానికి చెందిన ఓ వ్యక్తిని పాము కాటుకు గురైన అనంతరం సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురాగా, సుమారు రెండున్నర గంటల పాటు యాంటీ స్నేక్ వెనం (యాంటీడోట్) అందలేదనే ఆరోపణలు వచ్చాయని సండ్ర తెలిపారు. పరిస్థితి విషమించడంతో బాధితుడిని ఖమ్మం ఆసుపత్రికి తరలించాల్సి వచ్చిందని పేర్కొన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఆసుపత్రిలో అత్యవసర వైద్య సేవలను మరింత బలోపేతం చేయాలని సూచించారు.రోగుల ప్రాణాలకు సంబంధించిన విషయంలో రాజకీయాలకు, ఒత్తిళ్లకు తావుండకూడదని సండ్ర స్పష్టం చేశారు. రాజకీయాలు వేరు.. ప్రజల ప్రాణాలు వేరని, ముఖ్యంగా నిరుపేదలు ఆశ్రయించే ప్రభుత్వ ఆసుపత్రుల్లో మానవతా దృక్పథంతో వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత వైద్యులు, సిబ్బందిపై ఉందన్నారు.వైద్య వృత్తిని ప్రజలు ఎంతో పవిత్రంగా భావిస్తారని, వైద్యులను భగవంతుడితో సమానంగా గౌరవిస్తారని సండ్ర గుర్తుచేశారు. వైద్యులు, సిబ్బంది అవసరమైన సమయంలో రోగులకు అందుబాటులో ఉండటంతో పాటు, అత్యవసర పరిస్థితుల్లో తక్షణ వైద్యం అందించేలా విధులను నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి మంచి పేరు వచ్చేలా వైద్య,సేవలనుమెరుగుపరచాలని, ఓపీ విభాగంతో పాటు అన్ని విభాగాల్లోనూ నిరుపేదలకు నాణ్యమైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని సండ్ర కోరారు.





వైద్యులు, సిబ్బంది రోగుల పట్ల మానవత్వంతో వ్యవహరించి, వారి ప్రాణాలను కాపాడటమే ప్రధాన కర్తవ్యంగా భావించాలనిసూచించారు.ప్రజల ఆరోగ్యంతో చెలగాటం వద్దు. సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పేదలకు నాణ్యమైన వైద్యం అందేలా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలి. ఆసుపత్రిలోని సమస్యలను పరిష్కరించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి అని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య డిమాండ్ చేశారు.

# మున్సిపల్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటం.

**ఖమ్మం, ఆగస్టు 22,మీ వార్త ప్రతినిధి :**మున్సిపల్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలని ఉద్యోగ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు.ఉద్యోగుల హక్కులు, సంక్షేమం,పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా ముందుకు సాగాలని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొండేపాటి శ్రీనివాస్, కార్పొరేటర్ మాదుగు వేణలల్లి, అర్జెంటింగ్ సెక్రటరీ, డివిజనల్ సెంట్రల్ యూనియన్ జేడీఎం. జైపాల్ విజయ్ కుమార్, డివిజనల్ యూనియన్ ఖమ్మం నగర అధ్యక్షుడు బెజ్జంకి ప్రభాకరాచారి పాల్గొన్నారు.ప్రత్యేక అతిథులుగా రంజిత్ కుమార్, ఎం. రాజ్ కుమార్, జి.వి.ఎస్.డి. ప్రసాద్, టి. ధరణీకుమార్, టి.శ్రీనివాసులు, వి. నరేందర్, నవ్యజ్యోతి, ఎస్. సుజాత, గుగులోతు బిక్కు, కాంపాటి వెంకటరమణ, ఎ.సుధాకర్, జి. శ్రీనివాసరావు, బుర్ర నాగేశ్వరరావు, సూరేపల్లి శ్రీనివాసరావు, బుర్ర వెంకటేశ్వర్లు, మల్లెపాక బంగారి తదితరులు పాల్గొన్నారు.
తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు గుగులోతు బిక్కు, జిల్లా కార్యదర్శి కాంపాటి వెంకటరమణ కార్యక్రమంలో పాల్గొని ఉద్యోగుల సమస్యలపై మాట్లాడారు. మున్సిపల్ ఎంప్లాయిస్ ఫోరం ప్రతినిధులు ఎ. సుధాకర్, జి. శ్రీనివాసరావు, బుర్ర నాగేశ్వరరావు, సూరేపల్లి శ్రీనివాసరావు, బుర్ర వెంకటేశ్వర్లు, మల్లెపాక బంగారి కూడా హాజరయ్యారు.మున్సిపల్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం,ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని నాయకులు తెలిపారు. ఉద్యోగుల ఐక్యతను మరింత బలోపేతం చేసి హక్కుల సాధన కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.



## ప్రతి రోజు ప్రజా పాలన

**దమ్మపేట ఆగస్టు 22 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:**
గండుగులల్లి క్యాంపుకార్యాలయంలో ప్రతిరోజు ఎమ్మెల్యే జారె ఆదినారాయణలి నిర్వహించే ప్రతి రోజు ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా అశ్వారావుపేట నియోజకవర్గంలో ఐదుమండలాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి పరిష్కారం అయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఫోన్ ద్వారా ఆదేశించారు...



## కిష్టారం ఓసీని సందర్శించిన డైరెక్టర్ పి పి కొప్పుల వెంకటేశ్వర్లు

**సత్తుపల్లి ఆగష్టు 22మీ వార్త అర్ సి:**






సత్తుపల్లి ఏరియాలోని కిష్టారం ఓసీని సింగరేణి డైరెక్టర్ పి పి కొప్పుల వెంకటేశ్వర్లు సందర్శించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ వెంకటాచారి, ప్రాజెక్ట్ ఆఫీసర్ సునీల్ వర్మ, మేనేజర్ రామకృష్ణ తదితర అధికారులతో కలిసి కిష్టారం ఓసీని పరిశీలించారు.అనంతరం కిష్టారం ఓసీ క్యాంటీన్‌లో కార్మికులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. క్యాంటీన్‌లోని పరిస్థితులను, కార్మికులకు అందుతున్న సౌకర్యాలను కార్మికులను అడిగి తెలుసుకున్నారు. కార్మికులందరికీ నాణ్యమైన, రుచికరమైన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు, ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ సూర్య ప్రకాష్, అధికారులు, కార్మికులు, డీఎల్ఆర్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.కె. బాజీకి బీసీ సంక్షేమ సంఘం టౌన్ అధ్యక్ష బాధ్యతలు

**సత్తుపల్లి ఆగస్టు 22 మీ వార్త అర్ సి:** జాతీయ బీసీ సంక్షేమ సంఘం సత్తుపల్లి టౌన్ అధ్యక్షులుగా కోమేపల్లి కాలనీకి చెందిన ఎస్.కె.బాజీనియమితులయ్యారు. శనివారం సత్తుపల్లి నియోజకవర్గ సంఘ కార్యాలయంలో నియోజకవర్గ అధ్యక్షులు ఉప్పు హనుమంతరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా నారాయణవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీల హక్కులు, సంక్షేమం కోసం సంఘాన్ని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సత్తుపల్లి పట్టణంలో సంఘాన్ని బలోపేతం చేస్తూ బీసీల సమస్యల పరిష్కారానికి ఎస్.కె. బాజీ కృషి చేయాలని ఆకాంక్షించారు.
నూతన అధ్యక్షుడు ఎస్.కె. బాజీ ప్రస్తుతం సింగరేణి సత్తుపల్లి ఏరియా ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడిగాకొనసాగుతున్నారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ బీసీ సంక్షేమ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా జిల్లా ఇన్‌చార్జి మరీదు ప్రసాద్, రజక సంఘం సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు విరివాడ నాగభూషణం, యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కోమటి తిరుమలరావు, విద్యార్థి సంఘం నియోజకవర్గ అధ్యక్షులు తమ్మిశెట్టి గణేష్, దేవుళ్ల శీను, బీసీ సంఘం నాయకులు షేక్ ఖలీల్, రహీం, ఖాదర్ బాబా, రాంబాబు తదితరులు పాల్గొన్నారు



## ఘనంగామెగాస్టార్ చిరంజీవి 71వ పుట్టినరోజు వేడుకలు

**సత్తుపల్లి ఆగస్టు 22 మీ వార్త టౌన్ రిపోర్టర్ :**సత్తుపల్లి సెంటర్లో సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద చిరంజీవి సేవా సమితి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది దీనికి సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షులు కాలం రామకృష్ణ సత్తుపల్లి మండల అధ్యక్షులు సుమాంజలి





ఫోటో స్టూడియో రాము పట్టణ అధ్యక్షులు ఎండీ యాసిర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు సీనియర్ నాయకులు కమల్ పాషా కౌన్సిలర్స్ గ్రాండ్ మౌలాలి తోట సుజలా రాణి స్నేహ ప్రసాద్ ఆర్టీసీ కిషోర్ ఎల్ఐసి సారంగపాణి మచ్చ చిన్ని ఆళ్ళ నరేష్ పాండ్య విజయ్ తరుణ్ ఓలేటి సూర్య ఎండి సైఫ్ పవన్ మరియు చిరంజీవి అభిమానులు పాల్గొన్నారు తరువాత అభిమానులంతా కలిసి గవర్నమెంట్ హాస్పిటల్ నందు రోగులకు గవర్నమెంటు ఆఫీసులో సూపర్డెంట్ సురేష్ నారాయణ ఆధ్వర్యంలో బ్రెడ్ ఫ్రూట్స్ హాస్పిటల్లో రోగులందరికీ పంచి పెట్టడం జరిగింది ఈ కార్యక్రమానికి హాజరైన అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రాజబొల్లారం తండా విద్యార్థుల భవిష్యత్తుకు శాశ్వత పాఠశాల భవనం కావాలి

**- ఎంపీ ఈటల రాజేందర్‌కు టీపీసీ సభ్యులు డాక్టర్ భట్టు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వినతి**





**కామేపల్లి, ఆగస్టు 22 మీ వార్త ప్రతినిధి :** రాజబొల్లారం తండా ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న చిన్నారులు ఇరుకైన గదుల్లో సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని, వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని శాశ్వత పాఠశాల భవనం నిర్మించాలని టీపీసీ సభ్యులు డాక్టర్ భట్టు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతిరావు మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ని కలిసి శనివారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భం గా విద్యార్థులకు ఎదురవు తున్న ఇబ్బందులను ఎంపీ దృష్టికి తీసుకెళ్లి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి పాఠశాల భవన నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు."పిల్లల చదువుకు మంచి భవనం అంటే కేవలం గోడలు కాదు...వారి భవిష్యత్తుకు బలమైన పునాది" అని గ్రామ పెద్దలు ఎంపీ కి విజ్ఞప్తి చేశారు.వినతిపై ఈటల రాజేందర్ సానుకూలంగా స్పందించి,సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడం పట్ల డాక్టర్ భట్టు నాగేశ్వరరావు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాజు నాయక్, కౌన్సిలర్ అభ్యర్థి నరేందర్ నాయక్, మాజీ సర్పంచ్ మంగ్యా నాయక్, గోపి నాయక్, చందర్ నాయక్, రవి నాయక్, నరేష్ నాయక్, బాలరాజ్ నాయక్, ఆకాష్ నాయక్, సంతూర్ నాయక్,రమేష్ నాయక్ తదితర గ్రామ పెద్దలు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బైరవునిపల్లి లో రాయపూడి పుష్పవతి కుటుంబ సభ్యులను పరామర్శించిన కొడాలి గోవింద రావు

**నేలకొండపల్లి ఆగస్టు 22 మీ వార్త ఆర్ సి** :నేలకొండపల్లి మండలం బైరవునిపల్లి లో ఇటీవల మరణించిన రాయపూడి పుష్పవతి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించి,ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు .పుష్పవతి కుటుంబానికి అండగా ఉంటామని అధైర్య పడవద్దన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మణ్ రావు,మామిడి వెంకన్న,గుడిబోయిన వెంకటేశ్వర్లు,మరికంటి రమేష్,గోళ్ళ శ్రీను,దండు సైదులు,షేక్ మదార్ సాహెబ్,సీపీఐ నాయకులు కనకబండి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.



## పంటల నమోదు కార్యక్రమాన్ని పర్యవేక్షించిన సహాయ వ్యవసాయ సంచాలకులు కొంగర వెంకటేశ్వరరావు

**కామేపల్లి, ఆగస్టు 22 మీ వార్త ప్రతినిధి :**

కామేపల్లి మండలం లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పంటల నమోదు కార్యక్రమాన్ని ఖమ్మం డివిజన్ సహాయ వ్యవ సాయ సంచాలకులు కొంగర వెంకటేశ్వరరావు శనివారం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు.వానాకా లం రైతు వారిగా పంటల నమోదు కార్యక్రమం ను వాలంటీర్ల సహాయంతో డిజిటల్ క్రాప్ సర్వే పంటల నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తుండడంతో ఆయన పరిశీలించి వాలంటీర్లకు పలు సూచనలు చేశారు.సమగ్రంగా పటిష్టంగా పంటల నమోదు ప్రక్రియను నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.తారాదేవి,కామేపల్లి ఏఈఓ బి.జగదీశ్వర్ పాల్గొన్నారు.



## బైరవునిపల్లి లో రాయపూడి పుష్పవతి కుటుంబ సభ్యులను పరామర్శించిన కొడాలి గోవింద రావు



నేలకొండపల్లి ఆగస్టు 22 మీ వార్త ఆర్ సి

నేలకొండపల్లి మండలం బైరవునిపల్లి లో ఇటీవల మరణించిన రాయపూడి పుష్పవతి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి,ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు .పుష్పవతి కుటుంబానికి అండగా ఉంటామని అధైర్య పడవద్దన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మణ్ రావు,మామిడి వెంకన్న,గుడిబోయిన వెంకటేశ్వర్లు,మరికంటి రమేష్,గోళ్ళ శ్రీను,దండు సైదులు,షేక్ మదార్ సాహెబ్,సీపీఐ నాయకులు కనకబండి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్లో ఘనంగా మెగాస్టార్ చిరంజీవి 72వ జన్మదిన వేడుకలు.

ఖమ్మం, ఆగస్టు 22,మీ వార్త ప్రతినిధి.





ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్‌లో వాకర్స్ కమిటీ మరియు అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా మెగాస్టార్ చిరంజీవి 72వ జన్మదిన వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలిండియా మెగాస్టార్ చిరంజీవి ఫ్యాన్స్ సభ్యులు పూలగార భాస్కర్ మాట్లాడుతూ. చిరంజీవి సినీ రంగంలో అందిస్తున్న సేవలను, సామాజిక కార్యక్రమాలను కొనియాడారు. మెగాస్టార్ చిరంజీవి 71 సంవత్సరాలు పూర్తి చేసుకొని 72వ సంవత్సరంలో అడుగిడుతున్న సందర్భంగా మరెన్నో సంవత్సరాలు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వాకర్స్ కమిటీ అధ్యక్షులు రామనాథం, మాజీ కార్పొరేటర్ బుడిగెం శ్రీనివాస్, కోలగట్ల హరి, శేఖర్, యం.ఇ.ఓ దామోదర్ రెడ్డి, నర్సింహారావు, మంద వెంకటేశ్వర్లు, సొంటి వెంకట్, సీనియర్ నడక సాధకులు మరియు చిరంజీవి అభిమానులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ విద్యార్థుల పట్ల ప్రభుత్వ మొండివైఖరి నశించాలి -GO no 97 తక్షణమే రద్దు చేయాలని..

దుమ్ముగూడెం ఆగస్టు 22 నిర్భయ వార్త ప్రతినిధి.



పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా చేసిన GO no 97 ని తక్షణమే రద్దుచేయాలని బి ఆర్ ఎస్ మండల కన్వీనర్ కణితి.రాముడు, కో కన్వీనర్ .జానీపాషా లు డిమాండ్ చేశారు.శనివారం దుమ్ముగూడెం జూనియర్ కళాశాల లో బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా.కాంతారావు ఆదేశాల మేరకు విద్యార్థులతో ధర్నా నిర్వహించి సమావేశం ఏర్పాటు చేసి 97 +హా వల్ల విద్యార్థులకు జరుగుతున్న అనర్థాలను వివరించారు,పాలిటెక్నిక్ విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసే ఈ +హా ను తక్షణమే రద్దు చేయాలని,విద్యార్థులకు మెరుగైన విద్య సౌకర్యాలు కల్పించాల్సిన ప్రభుత్వం పాలిటెక్నిక్ విద్యను అంతటితో పరిమితి చేస్తూ ప్రైవేట్ పరం చేయాలని చూస్తున్నారని,+హా అశీ 97 రద్దు చేయకుంటే బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు,ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్. పార్టీ అనుబంధ యువజన సంఘం కన్వీనర్ లంక.శివ,కో కన్వీనర్ వాగే. కృష్ణ, సోషల్ మీడియా అధ్యక్షులు దామెర్ల.శ్రీనివాస్,రాజు డైరెక్టర్ కాలువ.పూర్ణయ్య,విద్యార్థి విభాగం నాయకులు కణితి.సమీర్ తేజ,కణితి.గౌరిశంకర్,పాయం.బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు..

## ముచ్చర్ల బీసీ కాలనీలో రోడ్డును పరిశీలించిన ఎంపీడీవో సోంలాల్






కామేపల్లి, ఆగస్టు 22 మీ వార్త ప్రతినిధి:

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామం లోని బీసీ కాలనీలో విబిజీ రామ్ జీ పథకం కింద రూ.5 లక్షలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డు ను ఎంపీడీవో ధరావత్ సోంలాల్, పి ఆర్ ఏ ఈ వేములపల్లి కేశవరావు లు స్థానిక సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ తో కలిసి శనివారం పరిశీలించారు.చల్లా శ్రీను ఇంటి వద్ద నుండి వరి కొల్లు రాములు ఇంటి వరకు సిమెంట్ రోడ్డును నిర్మించనున్నారు.అందుకు సంబంధించిన ప్రాథమిక పనులను వారు పరిశీలించారు.ఈ కార్య క్రమంలో పంచాయతీ కార్యదర్శి పి.అనురాధ, బీసీ కాలనీవాసులు, స్థానికులు పాల్గొన్నారు.

# ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా షేక్ బాజీ బాబా నియామకం.





**ఖమ్మం, ఆగస్టు 21,మీ వార్త ప్రతినిధి:**ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా షేక్ బాజీ బాబా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు అడ్వకేట్ మహమ్మద్ షకీల్, హైదరాబాద్ పార్టీ కార్యాలయంలో షేక్ బాజీ బాబాకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు అడ్వకేట్ మహమ్మద్ షకిల్ మాట్లాడుతూ, పార్టీ సమావేశాలు అదేవిధంగా, పార్టీ అభివృద్ధి కోసం, మీడియా సమావేశాలు ప్రజా సమస్యలపై గొంతుకగా అధికార ప్రతినిధిగా బాజీ బాబాలు నియమించడం జరిగిందని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా తనపై పెద్ద ఎత్తున బాధ్యతను అందజేసిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, జాతీయ అధ్యక్షుడు ఖాదర్ మోయుద్దిన్,జాతీయ ప్రధాన కార్యదర్శి కేరళ మంత్రివర్యులు కునాల్ కుట్టి ఆశీస్సులతో, తెలంగాణ రాష్ట్ర కమిటీ వారికి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం వారి పక్షాన నిలబడి తన గొంతుకను వినిపిస్తానని, పార్టీ అభివృద్ధి కోసం పార్టీ తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా తెలంగాణ రాష్ట్రంలో పార్టీని అభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. దేశవ్యాప్తంగా ఐదుగురు ఎంపీలు 26 మంది ఎమ్మెల్యేలు తమిళనాడు కేరళ రెండు రాష్ట్రాలలో ప్రభుత్వంలో భాగస్వాములుగా తమ పార్టీ ఉందని, పార్టీ కోసం నిరంతరం పార్లమెంట్లో ప్రశ్నించే తమ ఎంపీలు ఉన్నారని ఇలాంటి పెద్ద పార్టీలో తాను పనిచేయటం చాలా గర్వంగా ఉందని పార్టీ ఇచ్చిన ఏ బాధ్యతను అయినా క్రమశిక్షణతో నిర్వహిస్తానని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

# ఓటు హక్కు రక్షణే ప్రజాస్వామ్యానికి పునాది





**- సమర్థవంతమైన బి ఎల్ ఏల ద్వారా ప్రతీ అర్హుడి ఓటును కాపాడుతూ, బూత్ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేసి కాంగ్రెస్ సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే మన లక్ష్యం-- ఎమ్మెల్యే జారె**

అశ్వరావుపేట ఆగస్టు 22 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:

కొత్తగూడెం క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ బి ఎల్ ఏఇన్చార్జ్ లు, కోఆర్డినేటర్లకు జిల్లా డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న లి,ఎమ్మెల్యే శ్రీ జారె ఆదినారాయణ గారి అధ్యక్షతన విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం లో గత నెల రోజులుగా ప్రతి బూత్‌లో క్రియాశీలకంగా వ్యవహరించిన బి ఎల్ ఏ ల సేవలను అభినందించారు. యిదే క్రమంలో సర్ మొదటి విడత అనంతరం ఫేజ్-2లో పూర్తి చేయాల్సిన ఫారమ్‌లు, పాటించాల్సిన నిబంధనలపై బిఎల్ఎలు, కోఆర్డినేటర్స్ మరియు సూపర్‌వైజర్లు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, అవగాహనతో పని చేయాలని సూచించారు. నియోజకవర్గ పరిధిలోని అర్హులైన నిజమైన ఓటర్ల ఓటు హక్కు రక్షణకు ఇంటింటికీ వెళ్లి పరిశీలించాలని, కాంగ్రెస్ పార్టీకి అనుకూలమైన ఓటర్లను గుర్తించి వారి ఓటును కాపాడాల్సిన పూర్తి బాధ్యత బి ఎల్ ఏ లపై ఉన్నదని దిశానిర్దేశం చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఈ కార్యక్రమాన్ని ఉద్యమంలా తీసుకొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు సమన్వయంతో పనిచేస్తూ పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం లిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లి నాయకత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, పేదవారికి,అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందేలా చూస్తూ వారిని కాంగ్రెస్ పార్టీతో అనుసంధానమై ఉండేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట నియోజకవర్గ పరిధిలోని డీసీసీ సభ్యులు, ఆత్మ కమిటీ చైర్మన్ వీరభద్రం. దీూాం ఇంచార్జిలు, మండల అధ్యక్షులు మరియు ,ముఖ్య నాయకులు పాల్గొన్నారు...

# సీఎంపై అనుచిత వ్యాఖ్యల పట్ల తీవ్ర ఆక్షేపణ



కూతురు వ్యాఖ్యలపై తల్లిదండ్రులు సమాధానం ఇవ్వాలి రాజకీయ దురుద్దేశంతోనే విదేశీ పర్యటనకు నిరాకరణ అధిష్టానం జోక్యం చేసుకొని కఠిన చర్యలు తీసుకోవాలి వైరా శాసన సభ్యులు రాందాస్ నాయక్

కారేపల్లి ఆగస్టు 22 మీ వార్త ప్రతినిధి కుటుంబ పాలనకు స్వస్తి చెప్పి ఎన్నో అవంతరాలు ఎదుర్కొని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కొండ సుస్మిత చేసిన అనుచిత వ్యాఖ్యల పట్ల తీవ్రంగా ఖండిస్తున్నామని దీనికి వారి తల్లిదండ్రులే బాధ్యులని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు మండల కేంద్రమైన కారేపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూరి రాంబాబు అధ్యక్షతన శనివారం వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొండ కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పార్టీ క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై కాంగ్రెస్ అధిష్టానం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినే లక్ష్యంగా చేసుకుని కొండా సుష్మిత చేసిన వ్యాఖ్యలపై రాందాస్ నాయక్ అసంతృప్తి వ్యక్తం చేశారు. కొండా సుష్మిత తన లక్ష్యం కాంగ్రెస్ పార్టీ కాదని, సీఎం రేవంత్ రెడ్డేనని చెప్పడం పార్టీ కి వ్యతిరేకమని తెలిపారు.పార్టీ నాయకత్వంపై బహిరంగంగా ఆరోపణలు చేయడం ద్వారా కార్యకర్తలు, నాయకుల్లో గందరగోళం సృష్టించే ప్రయత్నాలను సహించబోమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీని బలహీనపరిచే చర్యలను తీవ్రంగా అడ్డుకుంటామన్నారు. . కొండ కుటుంబ సభ్యులు తమ వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని ముఖ్యమంత్రికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అదే సమయంలో పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించిన వారిపై అధిష్టానం కఠినంగా వ్యవహరించాలని కోరారు. ఇకపోతే కాంగ్రెస్ పార్టీలో ఎన్నో పదవులు అనుభవించి నధర్మపురి అరవింద్ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. గత బి ఆర్ఎస్ ప్రభుత్వం 8 లక్షల కోట్ల రూపాయలు అప్పుల పాలు చేసి రాష్ట్ర ఆర్థిక వనరులను పూర్తిగా నాశనం చేసిన తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పదం వైపు తీసుకెళ్లాలని కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేస్తున్న ప్రయత్నాలను కేంద్రం అడుగడుగునా అడ్డుకుంటుందని విమర్శించారు.

అమెరికా పర్యటనపై బీజేపీ బి ఆర్ ఎస్ కుట్ర మన రాష్ట్రానికి ఆర్థిక వనరులు సమకూర్చే క్రమంలో విదేశీ పర్యటన కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన లండన్, అమెరికా పర్యటనల్లో అమెరికా పర్యటనకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడం బిజెపి బిఆర్ఎస్ కుట్రలో భాగమని తెలిపారు. లండన్ పర్యటనకు కేంద్రం అనుమతి ఇచ్చినప్పటికీ అమెరికా పర్యటనకు అనుమతి రాలేదు. దీంతో రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించడం రాజకీయపరమైన నిర్ణయమేనని ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక బీజేపీ, బీఆర్ఎస్ కలిసి కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు.తెలంగాణ అభివృద్ధి, పెట్టుబడులు, విద్యా రంగంలో అంతర్జాతీయ సంస్థలతో భాగస్వామ్యాల కోసం ముఖ్యమంత్రి విదేశీ పర్యటనలు చేపడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం చేపట్టే ముఖ్యమంత్రి పర్యటనలను రాజకీయాలకు అతీతంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తోటకూరి రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి భానోత్ రామ్మూర్తి నాయక్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు భుఖ్య రంజిత్ కుమార్, సర్పంచులు, బానోత్ రాందాస్ నాయక్,హీరాలాల్ , మేదరి వీర ప్రతాప్ తోని, బాలు నాయక్, గూగులోత్ భీముడు, ధరావత్ హేమలత ,అడ్డగోడ ఐలయ్య, టౌన్ ప్రెసిడెంట్ పోల గాని శ్రీను, విష్ణువర్ధన్ రెడ్డి, పెద్ద బోయిన ఉమాశంకర్, ధరావత్ వినోద్ నాయక్, షఫీ, తాజుద్దీన్, హనీఫ్, హేమ్లా నాయక్, బోడా సెట్ రామ్ తదితరులు పాల్గొన్నారు

## దివ్యాంగుల కు అండగా నిలుస్తున్న ప్రభుత్వం టీడీ. జేఏసీ చైర్మన్ పీ.వీ. చలమయ్య.



నేలకొండపల్లి ఆగస్టు 22 మీ వార్త ఆర్ సి

నేలకొండపల్లి మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం దివ్యాంగుల కు అండగా నిలుస్తుందని తెలంగాణ దివ్యాంగుల జేఏసీ చైర్మన్ పీ.వీ.చలమయ్య పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవ తో మండలం లోని దివ్యాంగులు ఆరుగురు కు స్కూటీలు అందించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయం లో ప్రభుత్వం కు కృతజ్ఞతలు తెలుపుతూ...అధికారులకు, ప్రజాప్రతినిధులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు....ఒక్కో స్కూటీ రూ.1.30 లక్షల విలువైన వాహనాలను దివ్యాంగులకు అందించారని పేర్కొన్నారు. దివ్యాంగుల ఆత్మగౌరవం నిలబెట్టుకునేలా మంత్రి వాహనాలు అందించారని అన్నారు. దివ్యాంగుల పక్షపాతిగా మంత్రి శ్రీనివాసరెడ్డి అన్ని సమస్యలను పరిష్కరిస్తున్నారని ఆయనకు రుణపడి ఉంటామని పేర్కొన్నారు. ప్రభుత్వం దివ్యాంగుల కు భరోసా కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో మండల స్పెషల్ ఆఫీసర్ కె.రవిబాబు, ఎంపీడీఓ యం.యర్రయ్య, తహశీల్దార్ పి.రాంప్రసాద్, సర్పంచ్ లు కట్టెకోల నాగార్జున, రాయపూడి రామారావు, కమదన ప్రవీణ్, ఏలూరి రామారావు, దండా రంగయ్య. టి.డీ.జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఖిల్లా రోప్ వే పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- పర్యాటకుల కోసం అనువైన పార్కింగ్ స్థలాన్ని తహసీల్దార్ గుర్తించాలి
- రోప్ వే నిర్మాణంలో నాణ్యతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి

ఖమ్మం, ఆగస్టు -22,మీ వార్త ప్రతినిధి.

ఖిల్లా రోప్ వే నిర్మాణ పనులను వేగవంతం చేసి, నిర్ణీత షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఖిల్లా రోప్ వే నిర్మాణ పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఇప్పటివరకు పూర్తయిన పనులు, జరుగుతున్న నిర్మాణ ప్రక్రియ, పనుల పురోగతి తదితర వివరాలను సంబంధిత అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఖిల్లా పైకి వెళ్లి నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ రోప్ వే నిర్మాణ పనులు ఆశించిన వేగంతో జరగడం లేదని, పనుల్లో వేగం పెంచాలని సూచించారు. నిర్మాణానికి అవసరమైన మెటీరియల్‌ను ముందస్తుగానే పక్కా ప్రణాళికతో సమకూర్చుకోవాలని, మెటీరియల్ కొరత కారణంగా పనులకు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పనుల పురోగతిపై సంబంధిత అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు నిరంతరం పర్యవేక్షిస్తూ ఫాలోఅప్ చేయాలని కలెక్టర్ సూచించారు. నిర్ణీత షెడ్యూల్ ప్రకారం ప్రతి దశ పనులను పూర్తి చేసేలా పక్కా కార్యాచరణ రూపొందించుకోవాలని అన్నారు.రోప్ వే



నిర్మాణంలో నాణ్యతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఖిల్లా ప్రాంతంలో షీట్ రాక్ ఉన్నందున జియాలజిస్ట్‌తో సమన్వయం చేసుకుని భౌగోళిక పరిస్థితులను పూర్తిగా పరిశీలించాలని సూచించారు. నిర్మాణానికి సంబంధించిన అవసరమైన అన్ని సాంకేతిక పరీక్షలను తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు.రోప్ వే నిర్మాణం అత్యంత పటిష్ఠంగా, సురక్షితంగా ఉండేలా అన్ని సాంకేతిక ప్రమాణాలను పాటించాలని కలెక్టర్ అన్నారు. పనుల నాణ్యత, భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, ప్రతి నిర్మాణ దశలో నాణ్యతా ప్రమాణాలను పరిశీలిస్తూ ముందుకు సాగాలని స్పష్టం చేశారు.పనులు వేగవంతంగా నాణ్యతతో పూర్తయ్యేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.ఖమ్మం ఖిల్లాకు మరింత మంది పర్యాటకులను ఆకర్షించేలా ప్రత్యేక పర్యాటక ఆకర్షణ కార్యక్రమాలు, సౌకర్యాలను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఖిల్లాపై స్టార్ గేజింగ్ కోసం టెలిస్కోప్ ఏర్పాటు చేసే అవకాశాలను



పరిశీలించాలని, దీనివల్ల సందర్శకులకు ప్రత్యేక అనుభూతి కల్పించడంతో పాటు పర్యాటక ఆకర్షణ మరింత పెరుగుతుందని అన్నారు.పర్యాటకుల సౌకర్యార్థం ఖిల్లాపై ఒక క్యాంటీన్‌ను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తద్వారా పర్యాటకులకు అవసరమైన ఆహార, త్రాగునీటి సౌకర్యాలు అందడంతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని అన్నారు.

పర్యాటకుల వాహనాల పార్కింగ్‌కు అనువైన స్థలాన్ని తహసీల్దార్ క్షేత్రస్థాయిలో పరిశీలించి గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఖిల్లాకు వచ్చే పర్యాటకులకు సౌకర్యవంతంగా ఉండేలా పార్కింగ్ ప్రాంతాన్ని ముందస్తుగా ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా టూరిజం శాఖ అధికారి సుమన్ చక్రవర్తి, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ జయచంద్ర, సంబంధిత అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రీ--సర్వే డేటా ఎంట్రీలో తప్పులకు తావులేకుండా జాగ్రత్తగా నమోదు చేయాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

- శాటిలైట్ ఆధారిత సర్వే వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలి
- భూ విస్తీర్ణం, హద్దుల వివరాల్లో ఎలాంటి పొరపాట్లు లేకుండా చూడాలి
- రీ--సర్వే వివరాలు భవిష్యత్‌లో దీర్ఘకాలం పాటు వినియోగంలో ఉంటాయి
- భూ వివరాలతో పాటు కోఆర్డినేట్లతో కూడిన మ్యాప్ అందించనున్నాం

కూసుమంచి ఆగస్టు 22 మీ వార్త ఆర్ సి

రీ సర్వే డేటా ఎంట్రీలో తప్పులకు తావు లేకుండా జాగ్రత్తగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. కూసుమంచి మండలం భగత్‌వీడు గ్రామంలో కొనసాగుతున్న రీ--సర్వే, డేటా ఎంట్రీ ప్రక్రియను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శనివారం పరిశీలించారు. కూసుమంచి తహసీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న డేటా ఎంట్రీ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్, సర్వే బృందాలు నమోదు చేస్తున్న వివరాలను క్షేత్రస్థాయి సర్వే వివరాలతో పరిశీలించారు.

ఈ సందర్భంగా భగత్‌వీడు గ్రామానికి చెందిన ఎ. వీరభద్రం, కె. శ్రీనివాస రెడ్డి, పసుపులేటి నాగేశ్వరరావు, తదితరుల భూముల సర్వే వివరాలను కలెక్టర్ పరిశీలించారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ రీ--సర్వేలో భాగంగా చేపడుతున్న డేటా ఎంట్రీ ప్రక్రియలో సర్వే బృందాలు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. భూ విస్తీర్ణం, హద్దులు, ఇతర వివరాలను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఖచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు.

శాటిలైట్ సాంకేతికతను ఉపయోగించి సర్వే నిర్వహిస్తున్నందున క్షేత్రస్థాయిలో వాస్తవంగా ఉన్న భూ విస్తీర్ణం మేరకే వివరాలు నమోదవుతాయని కలెక్టర్ తెలిపారు.

రీ--సర్వే ద్వారా నమోదు చేసే భూ వివరాలు భవిష్యత్‌లో అనేక సంవత్సరాల పాటు ఉపయోగపడతాయని, అందువల్ల డేటా ఎంట్రీ సమయంలో ప్రతి వివరాన్ని ఒకటికి రెండుసార్లు పరిశీలించి నమోదు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.



రీ--సర్వే పూర్తయిన అనంతరం భూ వివరాలతో పాటు కోఆర్డినేట్లతో కూడిన మ్యాప్‌ను అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రతి భూమికి సంబంధించిన వివరాలు ఖచ్చితంగా నమోదయ్యేలా సర్వే బృందాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

సర్వే ప్రక్రియలో క్షేత్రస్థాయిలో గుర్తించిన వివరాలు, డేటా ఎంట్రీలో నమోదు చేసిన వివరాలకు పూర్తి అనుసంధానం ఉండేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు.

ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట కూసుమంచి తహసీల్దార్ సైదులు, ఆర్ఐ జ్యోతి , సర్వే అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయం, ఖమ్మంచే జారీ చేయనైనది.

# ఎల్నినో ఎదుర్కొనేందుకు సిద్ధం కావాలి.

- పూరిగుడిసె...టార్పాలిన్ వారికే ఇందిరమ్మ ప్రాధాన్యత.
- నీటిని వృధా చేయకండి...భవిష్యత్ లో చాలా ఇబ్బందులు.
- మండల స్థాయి సమీక్ష సమావేశంలో అధికారుల వెల్లడి.

నేలకొండపల్లి, ఆగస్టు 22 మీ వార్త ఆర్ సి

ప్రస్తుత పరిస్థితుల ఎల్నిను ను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్' వెన్నపూసల సీతారాములు సూచించారు. మండల పరిషత్ కార్యాలయం లో మండల స్పెషల్ ఆఫీసర్ కె.రవిబాబు ఆధ్వర్యంలో శనివారం మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా శాఖల వారీగా సమీక్ష చేశారు. అనంతరం చైర్మన్ సీతారాములు మాట్లాడారు... ప్రభుత్వం పంచాయతీలను బలోపేతం చేసేందుకు అనేక చర్యలు తీసుకుటుందన్నారు. సమన్వయంతో గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. అధికారులు విధులను చిత్తశుద్ధితో చేసి ప్రభుత్వం లక్ష్యం ను నెరవేర్చాలని సూచించారు. ఎల్నినో తట్టుకునేందుకు నీటిని. పొదుపుగా వాడుకోవాలని సూచించారు. అందుకు తగ్గ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఎంపీడీఓ యం.యర్రయ్య మాట్లాడుతూ...మొదటి విడత లోని ఇందిరమ్మ ఇళ్ల ను అక్టోబర్ నాటికి పూర్తి చేయాలని సూచించారు.

రెండో విడత లో 600 ఇందిరమ్మ ఇళ్ల ను మంజూరు చేశారన్నారు. పూరి గుడిసెలు, టార్పాలిన్ ఇళ్లలో నివాసం ఉంటున్న వారికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఫించన్ ల దరఖాస్తులు నిబంధనల మేరకు ఆన్లైన్ చేయనున్నట్లు తెలిపారు. మిషన్ భగీరథ జెఈ మాధవి మాట్లాడారు... రానున్న కాలంలో ఎల్నినో వలన అనేక సమస్యలు వచ్చే అవకాశం ఉందన్నారు. నీటిని వృధా చేయకుండా, "పొదుపు గా వాడుకోవాలని సూచించారు. ప్రజలకు అవగాహన కల్పించాలని




సూచించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ పి.రాంప్రసాద్, మండల పంచాయతీ అధికారి యం. శ్రీనివాసరావు, ఆయా పంచాయతీ సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు రాయపూడి రామారావు, కట్టెకోల నాగార్జున, శీలం వెంకటలక్ష్మి, బోయిన వేణు, కమదన ప్రవీణ్, దండా రంగయ్య, ధీరావత్ ఆశోకరాణి, అమరగాని యల్లయ్య, తేజావత్ శివాజీ, గుండపనేని లక్ష్మణావు. ఏలూరి రామారావు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గచ్చిబౌలిలో ఘోర ప్రమాదం కూలిన ఐదంతస్తుల భవనం



**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో ఘోర ప్రమాదం జరిగింది. గచ్చి బౌలి పోలీస్ స్టేషన్ పరిధిలోని అంజయ్యనగర్‌లో నిర్మాణంలో ఉన్న ఓ ఐదంతస్తుల భవనం ఒక్కసారిగా కుప్పకూలింది. భవనం కూలి భారీ శబ్దం రావడంతో భయపడిపోయిన స్థానిక జనాలంతా అక్కడి నుంచి దూరంగా పరుగులు పెట్టారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో ఘోర ప్రమాదం జరిగింది. అంజయ్యనగర్‌లో నిర్మాణంలో ఉన్న ఓ భవనం కూలిపోవడంతో ఓ వ్యక్తి మరణించగా మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది గాయపడిన వ్యక్తిని హాస్పిటల్‌కు తరలించారు. వివరాల్లోకి వెళ్తే.. అంజయ్యనగర్‌లో నాలను అనుకుని అక్రమంగా తక్కువ స్థలంలో ఓ వ్యక్తి ఏడు అంతస్తులతో ఓ భవన నిర్మాణం చేపట్టారు. కేవలం 50 గజాల స్థలంలోనే దాదాపు ఏడు అంతస్థుల నిర్మాణం చేపట్టారు. దీంతో భవన నిర్మాణం పూర్తి కాకుండానే అది కుప్పకూలింది. శనివారం మధ్యాహ్నం సరిగ్గా ఒంటి సమయంలో నిర్మాణంలో ఉన్న ఆ భవనం ఒక్కసారిగా కూలిపోయింది.యజమాని అత్యాశకు పక్కనే ఉన్న నిర్మాణాలు సైతం పాక్షికంగా కూలిపోయాయి. నిర్మాణంలో ఉన్న భవనం కూలి పక్కనే వైట్ ఫీల్డ్ రోడ్డులో ఉన్న మరో అపార్ట్మెంట్ పై పడిపోయింది.

## 24 న గంగారం లో ఆటో లు బంద్

- రవాణా రంగ కార్మికులకు సంక్షేమ చట్టం ఇవ్వాలి: జాజిరి శ్రీనివాస్(వృకాస రాష్ట్ర కమిటి సభ్యులు )
- ఈవి ఆటోలతో జీవితాలు బుగ్గిపాలు: మల్లూరు చంద్రశేఖర్(సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి)



సత్తుపల్లి,ఆగస్టు22మీ వార్త టౌన్ రిపోర్టర్

తెలంగాణ రాష్ట్రంలో ఆగస్టు24 న ఆటో రవాణా కార్మికుల జేఏసీ తలపెట్టిన బంద్ లో సత్తుపల్లి మండలం గంగారం గ్రామంలో గల రింగ్ సెంటర్ లో ఉన్న శ్రీ హనుమాన్ ఆటో వర్కర్స్ బంద్ లో పాల్గొంటామని శనివారం స్పష్టం చేశారు.జెఏసి ముద్రించిన గోడప్రతులను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న తెలంగాణా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు జాజిరి శ్రీనివాస్,సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లూరు చంద్రశేఖర్ లు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదాయానికి పరోక్షంగా ఆటో రవాణా కార్మికులు సహాయ పడుతున్నారని వారి సంక్షేమానికి భవన నిర్మాణ కార్మికులుకు ఏర్పాటు చేసినట్లే ఆటో కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఆర్టీసీ అనుసంధానంతో ఈవి ఆటోల తెచ్చే ప్రతిపాదన ను ప్రభుత్వం విరమించుకోవాలని లేకుంటే ఆటో కార్మికుల జీవితాలు బుగ్గిపాలు అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో: అడ్డా అధ్యక్షులు వినుకొండ వెంకటేశ్వరరావు,చింతా కొండలరావు, చీపూ సత్యనారాయణ,కొమ్మిగిరి రాజారావు,జువ్వా మారేశ్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి కుంటల నిర్మాణంతో భూగర్భ జలాల అభివృద్ధి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

కూసుమంచి ఆగస్టు 22 మీ వార్త ఆర్ సి



రైతుల పొలాల్లో నిర్మిస్తున్న నీటి కుంటలు (ఫారం పాండ్లు) భూగర్భ జలాల అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.

శనివారం కూసుమంచి మండల కేంద్రానికి చెందిన



రైతు అర్వపల్లి వెంకటేశ్వర్లు పొలంలో నిర్మిస్తున్న నీటి కుంటను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రధాన రహదారి నుంచి సుమారు 600 మీటర్ల మేర డొంక రహదారిలో నడుచుకుంటూ వెళ్లి నీటి కుంట నిర్మాణ పనులను పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నీటి కుంటల నిర్మాణం వల్ల వర్షపు నీటిని నిల్వ చేసుకోవడంతో పాటు, ఆ నీరు భూమిలోకి ఇంకి సమీపంలోని బోర్లు, బావుల్లో భూగర్భ జలమట్టం పెరుగుతుందని అన్నారు. నీటి నిల్వలు పెరగడం వల్ల భవిష్యత్తులో మత్స్య సంపద అభివృద్ధికి కూడా అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులు తమ పొలాల్లో నీటి సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం నీటి కుంట నిర్మాణం, పనుల పురోగతి, రైతులకు కలిగే ప్రయోజనాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించి, రైతులకు ఉపయోగపడే విధంగా పనులు నాణ్యతతో చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి తహసీల్దార్ సైదులు, గ్రామపంచాయతీ సర్పంచ్ కొండ కృష్ణవేణి, గ్రామపంచాయతీ కార్యదర్శి,వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో లో ఓల్టేజ్ సమస్య పరిష్కారం

- ట్రాన్స్ఫార్మర్ను ప్రారంభించిన ఎమ్మెల్యే

కారేపల్లి ఆగస్టు 22 మీ వార్త ప్రతినిది



గత కొన్ని నెలలుగా మండల కేంద్రమైన కారేపల్లి గ్రామంలో లో వోల్టేజ్ సమస్యతో గ్రామస్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై పలుమార్లు సర్పంచ్ వీర ప్రతాప్ టోనీ తో పాటు పాలకవర్గ సభ్యులు గ్రామస్తులు వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ విజ్ఞప్తి చేయగా ఎట్టికేలకు ఎమ్మెల్యే చొరవతో శనివారం నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడంతో లో వోల్టేజ్



సమస్య పరిష్కారం అయింది.కారేపల్లి సెక్షన్ లో గల కారేపల్లి గ్రామంలో వోల్టేజ్ సమస్యను అధిగమించడానికి ఏర్పాటు చేసిన 160 కె వి ఏ డి టి ఆర్ ను వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల కేంద్రమైన కారేపల్లి లో మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా తన వంతు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల సుమారు రెండు కోట్ల వ్యయంతో అంతర్ రహదారులు సీసీ నిర్మాణం పూర్తి చేశామన్నారు. ప్రజా అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు పూర్తి చేయడమే తన లక్ష్యంగా ఉంటుందన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా కారేపల్లి లోనే 90 కి పైగా ఇందిరమ్మ ఇల్లు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి గ్రామ సర్పంచ్ వీర ప్రతాప్ టోనీమండల కాంగ్రెస్ నాయకులు వార్డు సభ్యులు విద్యుత్ శాఖ ఏఈతో పాటుగా విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ హాస్టల్‌లో జిల్లా డి ఎస్ సి డి ఓ శ్రీలత ఆకస్మిక తనిఖీలు

లిమణుగూరు ఆగస్టు 22 మీ వార్త ప్రతినిధి :



మణుగూరు మండలం సమితిసింగారం పరిధిలోని బస్ డిపో వెనుక ఉన్న ఎస్సీ హాస్టల్‌ను జిల్లా డి ఎస్ సి డి ఓ అధికారి శ్రీలత శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్‌లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, భోజన నాణ్యత, మెనూ అమలు తదితర అంశాలను ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో నేరుగా మాట్లాడిన శ్రీలత.. హాస్టల్‌లో మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా? ఆహారం నాణ్యత ఎలా ఉంది? ఏమైనా సమస్యలు ఉన్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల నుంచి పలు వివరాలను సేకరించారు.అదేవిధంగా ఎస్సీ ఇంటర్ కాలేజీ హాస్టల్ విద్యార్థులు, చిన్న పిల్లల హాస్టల్ విద్యార్థులు ఒకే ప్రాంగణంలో ఉండటంతో తరచూ గొడవలు జరుగుతున్నట్లు వచ్చిన వరుస కథనాల నేపథ్యంలో సమస్యను పరిశీలించారు. ఇంటర్ కాలేజీ హాస్టల్ విద్యార్థులను వేరే భవనంలో ఉంచి పర్యవేక్షణకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించేందుకు శ్రీలత మణుగూరుకు వచ్చినట్లు తెలిసింది.విద్యార్థులకు ప్రశాంతమైన వాతావరణం కల్పించడంతో పాటు వారి భద్రత, విద్యాభ్యాసానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించినట్లు సమాచారం.ఈ తనిఖీల ఏ ఎస్ సీడీఓ హనుమంతరావు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ కె. నరేష్ కుమార్, ఇంటర్ కాలేజీ హాస్టల్ వార్డెన్‌తో పాటు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయులకు పెన్షనర్లకు కార్పొరేట్ హాస్పిటల్లో వైద్య సేవలు

- అమలుకు శ్రీకారం చుట్టిన ప్రజాపాలన ప్రభుత్వం
- కృతజ్ఞతలు తెలిపిన ఎస్ టి ఎఫ్ నేత సపావట్ కిషన్ నాయక్

కామేపల్లి, ఆగస్టు 22 మీ వార్త ప్రతినిధి :



ఉద్యోగ ఉపాధ్యాయులకు,పెన్షనర్లకు ప్రజా పాలన ప్రభుత్వం కార్పొరేట్ వైద్యశాలల్లో వైద్య సేవలు అందిస్తుందని ఎస్ టి ఎఫ్ కామేపల్లి మండల బాధ్యులు సపావట్ కిషన్ నాయక్ శనివారం తెలిపారు.వైద్య సేవలు అమలు కు సర్కారు శ్రీకారం చుట్టినందుకు హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని కార్పొరేట్ వైద్యశాలల్లో వైద్యం అందించేందుకు పూనుకోవడంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ స్థాయిలో ఉద్యోగ ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు ఎంతగానో ప్రయోజనం కలగనుందని
కిషన్ నాయక్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఉపాధ్యాయ సంఘం ఎస్ టి ఎఫ్, టి జి టి టి ఎఫ్ శాఖల పక్షాన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు డి.సైదులు, ఎం.రాములు,ఎస్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇస్రో పరిశోధన, అత్యాధునిక సాంకేతికతలపై దృష్టి

**శ్రీహరికోట** : భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)లో కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఇకపై లాంచ్ వెహికల్స్ తయారీ, సాధారణ శాటిలైట్ల తయారీ వంటి కార్యకలాపాల నుంచి ఇస్రో క్రమంగా తప్పుకోనుంది. ఈ బాధ్యతలను ప్రైవేట్ సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థలకు అప్పగించనుంది. ఇస్రో పరిశోధన, అత్యాధునిక సాంకేతికత అభివృద్ధి, శాస్త్రీయ ప్రయోగాలు, ప్రత్యేక మిషన్లపై మరింత దృష్టి పెట్టనుంది.ఎకానమి సమ్మిట్‌లో ఇన్‌స్పేస్ చైర్మన్ డాక్టర్ పవన్ గోయెంకా ఈ విషయాన్ని వెల్లడించారు. "ఇస్రో ఇకపై ఎలాంటి లాంచ్ వెహికల్స్‌ను తయారు చేయదు. వాటి తయారీని ప్రైవేట్ రంగం లేదా ప్రభుత్వ రంగ సంస్థలు చేపడతాయి" అని ఆయన తెలిపారు.ఈ మార్పు ఇప్పటికే ప్రారంభమైంది. చిన్న ఉపగ్రహాలను ప్రయోగించే స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (ఎస్ఎస్ఎల్వీ) సాంకేతికత, ఉత్పత్తి హక్కులను బిడ్డింగ్ ప్రక్రియ ద్వారా హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్)కు బదిలీ చేశారు.తదుపరి దశలో భారత్ ప్రధాన రాకెట్లైన పీఎస్ఎల్వీ (పీఎస్ఎల్వీ), ఎల్వీఎం-3 (ఎల్వీఎం3) సాంకేతికత, తయారీ కూడా ప్రైవేట్ రంగానికి బదిలీ చేసే దిశగా చర్యలు సాగుతున్నాయి. అయితే ఈసారి ప్రభుత్వ రంగ సంస్థలకు బదులుగా ప్రైవేట్ పరిశ్రమలకే అవకాశం కల్పించనున్నట్లు గోయెంకా తెలిపారు.ఇకపై ఇస్రో ఒక తయారీ సంస్థగా కాకుండా ప్రధానంగా పరిశోధన, అభివృద్ధి సంస్థగా పనిచేయనుంది. కొత్త సాంకేతికతలు, శాస్త్రీయ మిషన్లు, ప్రత్యేక ఉపగ్రహాలు, అధునాతన అంతరిక్ష మౌలిక వసతుల అభివృద్ధిపై దృష్టి సారించనుంది.ఒక సాంకేతికత అభివృద్ధి చెంది వాణిజ్యపరంగా వినియోగించేందుకు సిద్ధమైన తర్వాత దానిని ప్రైవేట్ సంస్థలకు బదిలీ చేస్తామని గోయెంకా చెప్పారు. ఇప్పటివరకు ఇస్రోకు చెందిన 120 సాంకేతికతలను ప్రైవేట్ రంగానికి బదిలీ చేసినట్లు ఆయన వెల్లడించారు.ప్రభుత్వం నిర్మిస్తున్న కొత్త లాంచ్ సెంటర్ నిర్వహణ బాధ్యతలను కూడా ప్రైవేట్ రంగానికి అప్పగించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీనికి సంబంధించిన ఆపరేటర్‌ను వచ్చే నాలుగు లేదా ఐదు నెలల్లో ఖరారు చేసే అవకాశం ఉందని గోయెంకా తెలిపారు.భారత అంతరిక్ష ఆర్థిక వ్యవస్థను ప్రస్తుతం ఉన్న సుమారు 8 బిలియన్ డాలర్ల నుంచి 2033 నాటికి 44 బిలియన్ డాలర్లకు పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యాన్ని సాధించాలంటే ప్రభుత్వ డిమాండ్, అంతరిక్ష సాంకేతికతను ఇతర రంగాల్లో విస్తృతంగా వినియోగించడం, అంతర్జాతీయ మార్కెట్లలో భారత సంస్థల విస్తరణ కీలకమని గోయెంకా చెప్పారు.ప్రభుత్వం ప్రధాన కస్టమర్‌గా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. రక్షణ శాఖ ఇప్పటికే ప్రైవేట్ సంస్థలకు 31 ఉపగ్రహాల తయారీకి ఆర్డర్ ఇచ్చిందని, ఇదే విస్తృత కార్యక్రమంలో భాగంగా మరో 21 ఉపగ్రహాలను ఇస్రో తయారు చేయనుందని తెలిపారు.

## మేడిగడ్డ బ్యారేజ్ 7వ బ్లాక్‌లో కాంక్రీట్ నాణ్యత డొల్ల.. తేల్చేసిన సీడబ్ల్యూపీఆర్ఎస్ నివేదిక

**హైదరాబాద్** : కాళేశ్వరం ప్రాజెక్టులో అత్యంత కీలకమైన మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణ నాణ్యతపై మరో విస్మయకర అంశం వెలుగులోకి వచ్చింది. రెండేళ్ల క్రితం కుంగిపోయిన బ్యారేజీలోని 7వ బ్లాక్‌లో కాంక్రీట్ నాణ్యత అత్యంత పేలవంగా ఉన్నట్లు పుణేకు చెందిన సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ (సీడబ్ల్యూపీఆర్ఎస్) తన నివేదికలో స్పష్టం చేసింది. బ్యారేజీ పునరుద్ధరణ పనుల అంచనాలో భాగంగా నిర్వహించిన వివిధ పరీక్షల్లో ఈ చేదు నిజం వెల్లడైంది.సీడబ్ల్యూపీఆర్ఎస్ నిర్వహించిన అల్ట్రాసోనిక్ పల్స్ వెలాసిటీ, రీబౌండ్ హ్యామర్ పరీక్షల్లో 7వ బ్లాక్‌లోని 16 నుంచి 21వ సంఖ్య గల పియర్‌లలో కాంక్రీట్ నాణ్యత అత్యంత తక్కువగా లేదా అనుమానాస్పదంగా ఉన్నట్లు తేలింది. ముఖ్యంగా పియర్-19లో గరిష్ఠంగా 73.3 శాతం, పియర్-18లో 65.5 శాతం, పియర్-20లో 61.1 శాతం మేర నాణ్యత లోపాలు ఉన్నట్లు నివేదిక పేర్కొంది.

# రీసర్వే డేటా ఎంట్రీలో తప్పులకు తావులేకుండా జాగ్రత్తగా నమోదు చేయాలి.

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.
- భూ వివరాలతో పాటు కోఆర్డినేట్లతో కూడిన మ్యాప్ అందించనున్నాం

ఖమ్మం, ఆగస్టు -22,మీ వార్త ప్రతినిధి.

రీసర్వే డేటా ఎంట్రీలో తప్పులకు తావు లేకుండా జాగ్రత్తగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. కూసుమంచి మండలం భగత్‌వీడు గ్రామంలో కొనసాగుతున్న రీసర్వే, డేటా ఎంట్రీ ప్రక్రియను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శనివారం పరిశీలించారు. కూసుమంచి తహసీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న డేటా ఎంట్రీ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్, సర్వే బృందాలు నమోదు చేస్తున్న వివరాలను క్షేత్రస్థాయి సర్వే వివరాలతో పరిశీలించారు.ఈ సందర్భంగా భగత్‌వీడు గ్రామానికి చెందిన ఎ. వీరభద్రం, కె. శ్రీనివాస రెడ్డి, పసుపులేటి నాగేశ్వరరావు, తదితరుల భూముల సర్వే వివరాలను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ రీసర్వేలో భాగంగా చేపడుతున్న డేటా ఎంట్రీ ప్రక్రియలో సర్వే బృందాలు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. భూ విస్తీర్ణం, హద్దులు, ఇతర వివరాలను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఖచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు.శాటిలైట్ సాంకేతికతను ఉపయోగించి సర్వే నిర్వహిస్తున్నందున క్షేత్రస్థాయిలో వాస్తవంగా ఉన్న భూ విస్తీర్ణం మేరకే వివరాలు నమోదవుతాయని కలెక్టర్ తెలిపారు. రీసర్వే ద్వారా నమోదు చేసే భూ వివరాలు భవిష్యత్‌లో అనేక సంవత్సరాల పాటు ఉపయోగపడతాయని, అందువల్ల డేటా ఎంట్రీ సమయంలో ప్రతి వివరాన్ని ఒకటికి రెండుసార్లు పరిశీలించి నమోదు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రీసర్వే పూర్తయిన అనంతరం భూ వివరాలతో పాటు కోఆర్డినేట్లతో కూడిన మ్యాప్‌ను అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రతి భూమికి సంబంధించిన వివరాలు ఖచ్చితంగా నమోదయ్యేలా సర్వే బృందాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.సర్వే ప్రక్రియలో క్షేత్రస్థాయిలో గుర్తించిన వివరాలు, డేటా ఎంట్రీలో నమోదు చేసిన వివరాలకు పూర్తి అనుసంధానం ఉండేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట కూసుమంచి తహసీల్దార్ సైదులు, ఆర్ఐ జ్యోతి , సర్వే అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## కామేపల్లి మండలానికి 77 ఫారం ఫండ్ లు, 24 వివో బిల్డింగులు, 141 ఇంకుడు గుంతలు మంజూరు

- సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులు పనులను వేగవంతంగా నిర్వహించాలి
- సకాలంలో పూర్తి చేయాలి
- పనుల నిర్వహణ విషయంలో నిర్లక్ష్యం వద్దు
- ఎంపీడీవో ధరావత్ సోంలాల్

కామేపల్లి, ఆగస్టు 22 మీ వార్త ప్రతినిధి :

కామేపల్లి మండల పరిధిలోని 24 గ్రామ పంచాయతీలకు 77 ఫారం ఫండ్ లు, 24 వివో బిల్డింగులు, 141 ఇంటింటా ఇంకుడు గుంతలను ప్రభుత్వం మంజూరు చేసిందని ఎంపీడీవో ధరావత్ సోంలాల్ శనివారం తెలిపారు.అదే విధంగా 113 సోఫిట్లు, 60 కమ్యూనిటీ సోఫిట్ లు మంజూరైనట్టు తెలిపారు.ఆయా పనులను సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు త్వరితగతిన చేపట్టి పనులను వేగవంతంగా నిర్వహించి సకాలంలో పూర్తి చేయాలని కోరారు.ఈ విషయంలో ఎంత మాత్రమూ నిర్లక్ష్యం చేయవద్దన్నారు.ప్రతి ఇంటికి ఇంకుడు గుంత నిర్మాణం తప్పనిసరి అన్నారు.మురికి కాలువలు చివర నీళ్లు నిలిచి ఉన్న దగ్గర సోఫిట్ నిర్మించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ వివిఎస్ శాస్త్రి, పి ఆర్ ఏ ఈ కేశవరావు, ఏవో బి.తారా దేవి, ఏపీవో అద్దం కి శ్రీరాణి, ఈసీ దామాల వెంకటేశ్వర్లు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్ లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.





### అధిక్కారమా... అంతర్గత ప్రజాస్వామ్యమా....

# టీ కాంగ్రెస్‌లో ఏం జరుగుతోంది

**హైదరాబాద్** : తెలంగాణ అధికార పక్షం కాంగ్రెస్‌లో క్రమశిక్షణ అనే పదానికి కొత్త నిర్వచనం వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందనే వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణా కమిటీ చైర్మన్ మల్లు రవి చిన్నారెడ్డి , కొండా సురేఖ వంటి వారికి వరుసగా షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ముఖ్యంగా పరకాల నియోజకవర్గం అభ్యర్థిత్వం విషయంలో మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని సవాలు చేస్తూ విమర్శలు గుప్పించారన్న కారణంగా నేరుగా సురేఖకు నోటీసు ఇవ్వడం గాంధీ భవన్‌లో హాట్ టాపిక్‌గా మారింది. అయితే తన కుమార్తె వ్యాఖ్యలతో తనకేం సంబంధం లేదని కొండా సురేఖ రిప్లై ఇచ్చారు. ఇదే పార్టీలో బహిరంగంగా ప్రభుత్వంపై, అధిష్టానంపై విమర్శలు గుప్పిస్తున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మాత్రం ఎలాంటి నోటీసూ ఇవ్వకపోవడం వెనుక ఉన్న కారణం ఏమిటన్న ప్రశ్న వినిపిస్తోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పలుమార్లు తన అసంతృప్తిని, విమర్శలను బహిరంగంగానే వెళ్లగక్కారు. పార్టీ క్రమశిక్షణా కమిటీ సమావేశాల్లో రాజగోపాల్ రెడ్డి అంశం ప్రస్తావనకు వచ్చినప్పటికీ, ఆయన వ్యాఖ్యలు మా దృష్టికి రాలేదు అని దాటవేసిన కమిటీ పెద్దలు.. ఇప్పుడు మంత్రి కొండా సురేఖ విషయంలో మాత్రం అత్యంత వేగంగా స్పందించి నోటీసులు పంపడం వెనుక పెద్ద రాజకీయ కోణమే ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. రాజగోపాల్ రెడ్డి అసమ్మతి స్వరాన్ని చూసి మిగతా నేతలు కూడా అదే దారిలోకి వెళుతున్నారనేది నిజమే అయినప్పటికీ, ఆయనను పక్కనపెట్టి కేవలం కొండా సురేఖ, చిన్నారెడ్డి వంటి వారికి మాత్రమే నోటీసులు జారీ చేశారు. ఈ షోకాజ్ నోటీసుల పట్ల నాయకుల్లో ఏమాత్రం భయం లేకపోవడం తెలంగాణ కాంగ్రెస్‌లోని అసలు పరిస్థితికి అద్దం పడుతోంది. కొండా సురేఖ క్యాంప్ కూడా ఈ నోటీసుకు అత్యంత ఘాటుగా, వ్యూహాత్మకంగా రిప్లై ఇచ్చినట్లు తెలుస్తోంది. తన కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యలకు తల్లిగా తనకు షోకాజ్ నోటీసు జారీ చేయడం ఏంటని, ఒకవేళ ఇదే సూత్రాన్ని వర్తింపజేస్తే వెంకటరెడ్డి సోదరుడైన రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలకు కోమటిరెడ్డి వెంకటరెడ్డికి కూడా నోటీసులు ఇస్తారా అని సురేఖ వర్గీయులు ఘాటుగా ప్రశ్నిస్తున్నారు. పార్టీలో బిసి నేతలను టార్గెట్ చేస్తున్నారనే భావనను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ పరిణామాన్ని వారు సాధనంగా మార్చుకుంటున్నారు. గాంధీ భవన్ నుంచి జారీ అవుతున్న ఈ షోకాజ్ నోటీసుల వల్ల పార్టీలో క్రమశిక్షణ పెరగకపోగా, నాయకుల మధ్య అంతరం మరింత పెరుగుతోంది. నోటీసులు ఇచ్చే పెద్దలకు కూడా వీటి వల్ల క్షేత్రస్థాయిలో ఎలాంటి మార్పు ఉండదని, ఎవరినీ పార్టీ నుంచి సస్పెండ్ చేసే ధైర్యం అధిష్టానానికి లేదని బాగా తెలుసు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ, ఇలాంటి అరకొర చర్యల వల్ల వర్గపోరు మరింత ముదిరి పాకాన పడే ప్రమాదం ఉంది.గాంధీ భవన్ కల్చర్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం అంటేనే క్రమశిక్షణారాహిత్యం అని అనుకోవడం ప్రారంభించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక వర్గాన్ని ప్రోత్సహిస్తున్నారనే అసంతృప్తి కొండా మురళి, సురేఖ దంపతులతో పాటు వరంగల్, ఉమ్మడి నల్లగొండ జిల్లా నేతల్లో వ్యక్తమవుతుండగా, దానికి విరుగుడు కనిపెట్టకుండా కేవలం నోటీసుల పేరుతో బెదిరించే ప్రయత్నం చేయడం తుస్సుమంటోంది. డబుల్ స్టాండర్డ్స్ పద్ధతిని స్వయంగా సీఎం, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సరిదిద్దకపోతే.. అంతర్గత ప్రజాస్వామ్యం పేరుతో సాగే ఈ రచ్చ కాంగ్రెస్ గ్రాఫ్‌ను మరింత దిగజార్చడం ఖాయమని కాంగ్రెస్ క్యాడర్ గొణుక్కుంటున్నారు



### చిన్నారెడ్డిని సస్పెండ్ చేయండి

తెలంగాణ కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు మరోసారి బయటపడ్డాయి. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు, సీనియర్ నేత జి.చిన్నారెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ వనపర్తి ఎమ్మెల్యే టి. మేఘారెడ్డి నేరుగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు ఫిర్యాదు చేశారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న చిన్నారెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.శుక్రవారం న్యూఢిల్లీలో తన మద్దతుదారులతో కలిసి ఖర్గేను కలిసిన మేఘారెడ్డి.. చిన్నారెడ్డి పార్టీకి నష్టం కలిగించేలా మాట్లాడుతున్నారని వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, తమ ఫిర్యాదుపై ఖర్గే సానుకూలంగా స్పందించారని, నివేదిక ఇవ్వాలని తన కార్యాలయాన్ని ఆదేశించినట్లు తెలిపారు. ఇప్పటికే టీపీసీసీ క్రమశిక్షణ కమిటీకి అన్ని ఆధారాలు ఇచ్చామని, ఆ కమిటీ చిన్నారెడ్డికి షోకాజ్ నోటీసు జారీ చేసిందని వివరించారు.ఇటీవల వనపర్తి జిల్లా గోపాల్‌పేటలో జరిగిన ఓ కార్యక్రమంలో చిన్నారెడ్డి చేసిన వ్యాఖ్యలు ఈ వివాదానికి కారణమయ్యాయి. 2023 ఎన్నికల్లో డబ్బు కారణంగానే తనకు టికెట్ రాలేదని, అధిష్ఠానం, సీఎం రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యేపై ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. పార్టీలో ఉన్నా భరించలేకపోతున్నామని, మరో జీవన్‌రెడ్డిలా తిరుగుబాటు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించిన పార్టీ క్రమశిక్షణ కమిటీ ఆయనకు నోటీసులు పంపింది.